# బీమా కావాలంటే.. కేసీఆరే రావాలె

- పథకాలు కావాలంటే కేసీఆరే రావాలి
- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి
- కారు గుర్తుకు ఓటేసి సౌమ్యుడు, బీఆర్ఎస్ నియోజకవర్గ ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పు ఈశ్వర్‌ను గెలిపించుకుందాం
- గ్రామాల్లో శ్రేణుల ప్రచారం

**మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో చేర్చారని, బీమా కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని ఆ పార్టీ శ్రేణులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ధర్మపురిలో సౌమ్యుడైన కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుంటేనే నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ప్రజలు ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకే ఓటెయ్యాలన్నారు.**



ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ధర్మపురి, నవంబర్ 5: పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి–లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి–మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల–గుండయ్య, గడ్డం బాలరాజు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 5: కీచులాటపల్లి, బతికపల్లి, రాములపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు రాచకొండ స్వన్న–ఆనందం, తోట గంగాభవాని–శ్రీనివాస్, బాబు స్వామి, రాకేశ్, ఎంపీటీసీ కొత్తపల్లి రవీందర్, నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఈరి కనకయ్య, ఇరుగురాల అజయ్, లక్ష్మణ్, మడిగెల తిరుపతి, షేక్ హైదర్ షకీల్, మడిగెల మనోహర్, కముటం రాయమల్లు, వెల్మ సత్యనారాయణరెడ్డి, రాజయ్య, తోట మహేందర్, కట్ల తిరుపతి, పత్తెం మల్లేశం, పాదం తిరుపతి, తోడేటి లోకేశ్‌యాదవ్, నాగుల రాజశేఖర్‌గౌడ్, సాయిని రవీందర్, మధుకర్, నేరెళ్ల మహేశ్, బోగ లక్ష్మీనారాయణ, నర్సయ్యతోపాటు తదితరులున్నారు.

వెల్గటూర్, నవంబర్ 5: కుమ్మరిపల్లిలో మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండలాధ్యక్షుడు అల్లె వెంకటేశ్ యాదవ్, సర్పంచులు కొప్పుల విద్యాసాగర్, ఆగండ్ల తిరుపతి, యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతి, నాయకులు కూస మధుకర్, బైకని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పెగడపల్లి: కీచుటాలపల్లిలో ఓటు వేయాలని దివ్యాంగుడిని కోరుతున్న నాయకులు




వెల్గటూర్: కుమ్మరిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

## బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకుల చేరిక



బీజేపీ నాయకుడిని బీఆర్ఎస్‌లోని ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, నవంబర్ 5: తాళ్లకొత్తపేట బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు పున్నంగౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేసి ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో ఆదివారం కోటిలింగాలలో పార్టీలో చేరారు. ఈశ్వర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, నాయకులు ద్యావనపల్లి ఎల్లయ్య, నక్క రవితేజ, ధర్మాజీ సతీశ్, కూచనపల్లి రవి, గాదం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఈశ్వర్


గొల్లపల్లి, నవంబర్ 5: గుంజపడుగు బీజేపీ గ్రామాధ్యక్షుడు తూర్పాటి తిరుపతి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరారు. కరీంనగర్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తిరుపతి పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ రాజ్యలక్ష్మి–రవి, నవ్వ అంజన్న, తిరుపతి పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

జగిత్యాల, నవంబర్ 5: జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్‌ను కలెక్టర్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ ఆదివారం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారిరి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర్, ఆర్డీవో నరసింహామూర్తి పరిశీలకులను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కలు అందించారు.

## ఆటో కార్మికుడికి అండగా డీసీఎమ్మెస్ చైర్మన్

### ఆటో కొనుగోలుకు రూ.1.20లక్షల ఆర్థిక సాయం



మజిద్‌కు ఆటోను అందజేస్తున్న డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి, నవంబర్ 5: కరీంనగర్ డీసీఎమ్మెస్ చైర్మన్, ధర్మపురి అటో యూనియన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఆటో కార్మికునికి అండగా నిలిచాడు. ఆటో కొనుగోలు సంబంధించి రుణం డబ్బులు రూ.1.20 లక్షలు చెల్లించి ఉదారత చాటారు. వివరాలిలా ఉన్నాయి. ధర్మపురి పట్టణంలో పేద కుటుంబానికి చెందిన మహ్మద్ మజిద్ అనే ఆటో కార్మికుడు ఓ ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా ఆటో కొనుగోలు చేశాడు. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే ఆటోకు సంబంధించి కొన్ని ఈఎంఐలు చెల్లించగా.. మరో రూ.1.20 లక్షల రుణం బాకీ ఉండిపోయింది. మిగతా డబ్బులు చెల్లించాలని సదరు ఫైనాన్స్ నిర్వాహకులు ఒత్తిడి చేయడంతో మజిద్ సహాయం కోసం శ్రీకాంత్‌రెడ్డిని సంప్రదించాడు. స్పందించిన శ్రీకాంత్‌రెడ్డి ఫైనాన్స్ నిర్వాహకులకు మజీద్ బాకీ ఉన్న రూ.1.20 లక్షల రుణం మొత్తాన్ని చెల్లించి ఫైనాన్స్ క్లియరెన్స్ చేసి ఆటో తాళాలు అందించాడు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ కార్మికులు శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సయ్యద్ యూనస్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఆసిఫ్, ఏఎంసీ డైరెక్టర్ ఇక్రామ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అలీం, ముస్లిం సంఘం అధ్యక్షుడు అమ్జద్, ఆటో సభ్యుడు గాడిచెర్ల తిరుపతి తదితరులున్నారు..

## కారుకు ఓటేస్తేనే నిరంతర ప్రగతి

- కాంగ్రెస్ గ్యారెంటీలను విశ్వసించవద్దు
- తనను గెలిపిస్తే నియోజకవర్గం మొత్తానికి దళితబంధు
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- కటికనపల్లి, చామనపల్లి, న్యూ కొత్తపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల

ధర్మారం, నవంబర్ 5: కారుకు ఓటేస్తేనే నిరంతర ప్రగతి సాధ్యమని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉద్ఘాటించారు. ఆదివారం రాత్రి ధర్మారం మండలం కటికనపల్లి, చామనపల్లి న్యూ కొత్తపల్లి గ్రామాల్లో ప్రజాఆశీర్వాదయాత్రలు నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయాచోట్ల మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ బూటకపు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ధర్మపురి నియోజకవర్గం మొత్తానికి దళితబంధు వర్తింపజేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు సర్కారు చేపట్టిన పనులను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. నందిరిజర్వాయర్ ఎగువ భాగంలో ఉన్న చామనపల్లి గ్రామం నుంచి పునరావాసం కల్పించి కొత్తగా ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనని ఆయన హామీ ఇచ్చారు. చామనపల్లి మాజీ ఎంపీటీసీ వేల్పుల రేవతి నాగరాజు తిరిగి పార్టీలోకి వచ్చి మంత్రి ఈశ్వర్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. గ్రామం మాజీ సర్పంచ్ గౌడ శ్రీనివాస్,బీజేపీ నాయకుడు పాలమాకుల కరుణాకర్‌రెడ్డి మంత్రి ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాం రెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కారుపాకల రాజయ్య, దాసరి తిరుపతి, దార మల్లమ్మ , బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.